

# ప్రజాజ్యోతి

నల్లగొండ-సూర్యాపేట
యాదాద్రి భువనగిరి

మంగళవారం | 12 | మార్చి | 2024

పేజీలు: 8


ప్రజాజ్యోతి కథనానికి స్పందన....

## పరిమితికి మించి ప్రయాణం చేస్తే చర్యలు తప్పవు





ప్రజాజ్యోతి

08 Mar 2024 - Page 1

పరిమితికి మించి ఆటోలో
కూలీల ప్రయాణం

ఎంత చెప్పిన
వినిపించుకోని కూలీలు

..మిగతా 2లో

మోతె మార్చి11(ప్రజాజ్యోతి): ఎంత చెప్పినా వినిపించుకోకుండా పరిమితికి మించి ఆటో డ్రైవర్ తన లాభాపేక్ష కోసం మిరప కూలీలు ప్రయాణం చేయడం వలన మోతె మండల కేంద్రంలోని ఇటీవల బస్,ఆటో ప్రమాదం జరగడంతో పలువురు మృతి చెందారు.. ఈ ప్రమాదంలో ఆటోలో పరిమితికి మించి ఉండటం వలనే మృతుల సంఖ్య అధికమైందని పలు విశ్లేషణలో వెల్లడైంది. దీని దృష్ట్యా ఈ నెల 8 న తారీఖున " ప్రజాజ్యోతి పత్రికలో "పరిమితికి మించి ఆటోలో కూలీలా ప్రయాణం"అనే కథనాన్ని ప్రచురించడంతో దానికి స్పందన లభించింది. పోలీసులు రోజు ఉదయం సాయంత్రం కూలీలా ఆటోలు ఆపి పరిమితికి మించకుండా చర్యలు చేపడుతూ.. ఆటో డ్రైవర్లకు కౌన్సెలింగ్ ఇస్తూ... నిబంధనలు ఉల్లంగిస్తే కేసులు చేస్తామని స్థానిక ఎస్సై యాదవేందర్ రెడ్డి హెచ్చరించారు.

## ఈనెల 18 నుండి 10వ తరగతి పరీక్షలు

నల్లగొండ మార్చి 11(ప్రజాజ్యోతి): ఈ నెల 18 నుండి ఏప్రిల్ 2 వరకు పదవ తరగతి పబ్లిక్ పరీక్షలను నిర్వహించనున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి బి. భిక్షపతి ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్షలు ఉదయం 9:30 గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, నల్గొండ జిల్లాలో 109 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన తరగతి పరీక్షల పరీక్షల టైం టేబుల్ ను జత చేశారు.


# నీటి ఎద్దడి నివారణకు పటిష్ట చర్యలు చేపట్టండి

### మొక్కల రక్షణకు సత్వర చర్యలు తీసుకోవాలి

### ఉపాధి హామి పథకంలో చేపట్టిన సిసి రోడ్లు,సిసి డ్రైన్స్ పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు





సూర్యాపేట కలెక్టరేట్,మార్చి 11(ప్రజాజ్యోతి):వేసవి దృష్ట్యా నర్సరీలు,నాటిన మొక్కల కు నీటి వసతి కల్పించాలని జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు అధికారులను ఆదేశించారు.సూర్యాపేట జిల్లాలో భూసమస్యల పై ప్రత్యేక దృష్టి పెట్టాలని సంబంధిత అధికారులు ఆదేశించారు.కలెక్టరేట్ సమావేశ మందిరమంలో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లత తో కలసి పాల్గొని ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని జి.పి లలో ఉన్న నర్సరీలు,అలాగే నాటిన మొక్కలను సంరక్షించాలని సూచించారు.అలాగే గ్రామాలు,పట్టణాల్లో నీటి ఎద్దడి రాకుండా సంబంధిత అధికారులు నిరంతరం క్షేత్ర స్థాయి పర్యటనలు చేయాలని సూచించారు.పశువులకు నీటి తొట్టు లు లలో నీటి వసతి కల్పించాలని అన్నారు.యం జి యన్ ఆర్ ఇ జి స్ క్రింద గ్రామాల్లో చేపట్టిన సి.సి.రోడ్లు,సిసి డ్రైన్స్ అన్ని పనులు మార్చి మసాంతం నకు పూర్తి చేయాలని,అలాగే మండలాలవారిగా పనుల పురోగతి వివరాలు తెలుసుకొని పనులకు సంబంధించి ఎఫ్.టి.ఓలు జనరేట్ చేయాలని సూచించారు.అదేవిదంగా ధరణిలో ఫిజికల్ ఫైల్స్ తహసీల్దార్ స్థాయి,ఆర్.డి.ఓ స్థాయి పరిశీలించి అక్కడే పరిష్కరించాలని కలెక్టర్ కి సంబంధించినవి పంపించాలని సూచించారు.ప్రజావాణిలో వివిధ భూ సమస్యలపై 25 దరఖాస్తులు అందాయని అలాగే ఇతర శాఖల నుండి 16 మొత్తం 41 దరఖాస్తులు అందాయని కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో జెడ్పి సి.ఈ.ఓ అప్పారావు,డిఆర్డీఓ మధుసూదన్ రాజు,డి.ఎఫ్.ఓ సతీష్ కుమార్,డి.ఈ. ఓ అశోక్,డి.పి.ఓ సురేష్ కుమార్,డి.ఏ.ఓ శ్రీధర్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు,అర్జీదారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## పోటీ చేయలేం!

### చేతులెత్తేస్తున్న బీఆర్ఎస్ నేతలు

### అధినేత పిలుపునకు స్పందన కరువు


### రెండు జాతీయ పార్టీల మధ్య కుదేలవుతున్న కారు

### భవిష్యత్తుపై గులాబీ శ్రేణుల్లో నీలినీడలు

నిడమనూరు,మార్చి11(ప్రజాజ్యోతి):ఒక్క ఓటమి బీఆర్ఎస్ పార్టీ పతనాన్ని శాసిస్తున్నట్లు కనిపిస్తోంది. ఎన్నికలు వచ్చాయంటే టికెట్ల కోసం తీవ్ర స్థాయిలో పోటీ పడే గులాబీ నేతలు... ప్రస్తుతం కిలోమీ టర్ల దూరం పారిపోతున్నారు. పార్టీ అధిష్టానం పిలిచి టికెట్లు ఇస్తామని చెబుతున్నా పార్టీనేతలు ముందుకు రావడం లేదు. పైగా ఈ ఎన్నికల్లో

..మిగతా 2లో

## రంజాన్ నెల ప్రారంభం



### ముస్లిం సోదరసోదరీమణులకు శుభాకాంక్షలు తెలియచేసిన దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి



కొండ మల్లేపల్లి మార్చి 11 ప్రజా జ్యోతి: మహనీయుడైన మహ్మద్ ప్రవక్త ద్వారా దివ్య ఖురాన్ ఆవిర్భవించిన ఈ రంజాన్ మాసంలో.. నెల రోజులపాటు నియమ నిష్ఠలతో ముస్లింలు కఠిన ఉపవాస వ్రతం ఆచరించి అల్లాహ్ కృపకు పాత్రులవుతారని మరియు క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయికే రంజాన్ మాసం ఇచ్చే గొప్ప సందేశం అని అన్నారు.

ముస్లింలు అతిపవిత్రంగా భావించే ఈ నెలలో వారు అనేక దైవకార్యాలు చేస్తారని, ప్రతిరోజూ ఐదు సార్లు ప్రత్యేక ప్రార్థనలు జరుపుతారని, ఈ నెలలోనే అల్లా దైవదూత ద్వారా ఖురాన్‌ను ఆకాశం నుంచి పంపించారని ముస్లింల నమ్మకం అని కొండమల్లేపల్లి మండల ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి అన్నారు... మనిషిలోని చెడు భావాల్ని, అధర్మాన్ని, ద్వేషాన్ని రూపుమాపుతూ మానవాళికి హితాన్ని బోధించే పండుగ రంజాన్ అని, రంజాన్ మాసం ప్రారంభం సందర్భంగా ముస్లిం సోదరీ సోదరీమణులకు దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.



# పిడిఎస్ బియ్యం అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవు

**నల్లగొండ జిల్లా యస్.పి చందనా దీప్తి**

**అక్రమ రవాణా చేస్తున్న ముగ్గురు నిందితులు అరెస్ట్**

**వీరి వద్దనుండి 46.5 కింటాల్ పీడీఎస్ బియ్యం, 90 వేల రూపాయల, అశోక్ లేలాండ్ ట్రాలీ, మారుతి సుజుకి ఆల్టో వాహనాలు స్వాధీనం**

నల్లగొండ మార్చి 11(ప్రజాజ్యోతి): జిల్లా యస్.పి ఆదేశాల మేరకు నమ్మదగిన సమాచారం మేరకు నల్లగొండ జిల్లా టాస్క్ ఫోర్స్ టీం శాలిగౌరారం యస్.ఐ మరియు సిబ్బంది సమన్వయంతో కట్టంగూరు గ్రామానికి చెందిన గాధగోని సైదులు, గాధగోని జానకి రాములు అశోక్ లేలాండ్ వాహనం నందు తెలంగాణ ప్రభుత్వం పేద ప్రజలకు సరఫరా చేస్తున్న పిడిఎస్ బియ్యాన్ని ఆకారం గ్రామానికి చెందిన శ్యామల నాగరాజు వద్ద నుండి 93 బస్తాలు అనగా 46.5 క్వింటాలు బియ్యాన్ని అక్రమంగా కొనుగోలు చేసి తరలిస్తుండగా వాహనాన్ని పట్టుబడి చేసి సీజ్ చేసి పోలీస్ స్టేషన్ కి తరలించి కేసు నమోదు చేయడం జరిగింది తెలిపారు. ఈ సందర్భంగా యస్.పి మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా వివిధ రకాల చట్టవ్యతిరేక అసాంఘిక కార్యకలాపాలైన గంజా, జూదం బెట్టింగ్, అక్రమ పీడీఎస్ రైస్ రవాణా, లాంటి వాటిని అరికట్టేందుకు నిరంతరం నిఘా పెడుతూ స్పెషల్ డ్రైవ్ లు చేస్తూ విస్తృత స్థాయిలో దాడులు నిర్వహిస్తున్నామని అన్నారు. పేద ప్రజల సంక్షేమం దృష్ట్యా ప్రభుత్వం అందిస్తున్న పథకాలను పక్కదారి పట్టించిన, ప్రజల ఆహార భద్రతకు భంగం కలిగిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఈ లాంటి నేరాలు అలవాటుగా చేస్తున్న వారి పై పిడి ఆక్ట్ చట్టం నమోదు చేస్తామని అన్నారు. అక్రమ వ్యాపారాలకు అడ్డుకట్ట వేయడం కోసం పోలీసు శాఖ నిరంతరం స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తుందని అన్నారు.

# పోటీ చేయలేం!




**మొదటి పేజీ తరువాయి...**

పోటీ చేయలేం..అంటూ వెనకంజ వేస్తున్నారు. చివరకు పార్టీ అధినేత కేసీఆర్ పిలుపునకు సైతం పార్టీ నేతల నుంచి సరైన స్పందన రావడం లేదంటే.. పార్టీ పరిస్థితి ఏ స్థాయిలో ఉందో తెలుస్తోంది. ప్రధానంగా రెండు జాతీయ పార్టీ (కాంగ్రెస్, బీజేపీ)ల మధ్య కారు కుదేలవుతోంది. దీంతో పార్టీ భవిష్యత్తుపై పార్టీ శ్రేణుల్లో అప్పుడే ఆందోళనలు. నీలినీడలు ఏర్పడుతున్నాయి. వాస్తవానికి రాష్ట్రంలో ఎలాంటి ఎన్నికలు వచ్చినా సరే.... గులాబీ పార్టీలో ఉన్న సందడి, పార్టీ నేతల హడావిడి మరే పార్టీలో కనిపించదు. ప్రధానంగా పార్టీ అధికారంలో కొనసాగిన పదేళ్లలో అయితే..టికెట్ కోసం చివరి నిమిషం వరకు తీవ్ర స్థాయిలో పోటీ ఉండేది. ఇక పార్టీ అధినేత కేసీఆర్ సైతం అన్ని పార్టీల కంటే ముందుగానే అభ్యర్థులను ప్రకటించేవారు. అయితే ఇదంతా అసెంబ్లీ ఎన్నికల ముందు వరకు బీఆర్ఎస్ పార్టీలో ఉండేది. కానీ పార్టీలో అటువంటి ఛాయలు మచ్చుకైనా కనిపించడం లేదు. నేడు, రేపో పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించిన నోటిఫికేషన్ వెలువడనున్న నేపథ్యంలో కూడా రాష్ట్రంలోని పదిహేను లోక్ సభ స్థానాలకు గానూ కేవలం నలుగురు అభ్యర్థుల పేర్లను మాత్రమే ప్రకటించింది. ఇక మిగిలిన నియోజకవర్గాల్లో అభ్యర్థులను ప్రకటించే లోగానే సిట్టింగ్ శాసనసభ్యులు పార్టీ మారుతున్నారు. వారంతా బీజేపీ లేదా కాంగ్రెస్ పార్టీలో చేరిపోతున్నారు. దీంతో ఆయా స్థానాల్లో కొత్త అభ్యర్థుల కోసం కేసీఆర్ మళ్లీ అన్వేషణ కొనసాగించాల్సివస్తోంది. మరి కొందరు సిట్టింగ్ పార్లమెంట్ సభ్యులేమో..రానున్న ఎన్నికల్లో పోటీ చేయడానికి ముందుకు రావడం లేదు. ఈ పరిణామాలు బీఆర్ఎస్ అధిష్టానాన్ని తీవ్ర స్థాయిలో కలవరపెడుతున్నాయి. పేరుకు జాతీయ పార్టీయే అయినప్పటికీ ప్రస్తుతం బీఆర్ఎస్ పార్టీ అటు జాతీయ పార్టీకి ఇటు ప్రాంతీయ పార్టీకి కాకుండా పోయిందన్న వాదన రాజకీయవర్గాల్లో వినిపిస్తోంది. అలాగే రెండు జాతీయ పార్టీల వ్యూహాలు... ప్రతివ్యూహాల మధ్య ఇరుక్కుని విలవిలాడి పోతోంది. పోటీ చేసేందుకు అభ్యర్థులు కరువు..? టికెట్టు కోసం తీవ్ర స్థాయిలో పోటీ కనిపిం చిన పార్టీలో ప్రస్తుతం దీటైన అభ్యర్థులు లభించడం లేదు. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమిని భరించలేని బీఆర్ఎస్ నేతలు ఒక్కరొక్కరుగా కారు దిగిపోతున్నారు. కొందరు పార్టీ మారితే..మరికొందరు నేతలు మాత్రం పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారు. ఒకప్పుడు పార్టీ సీటు ఇస్తే చాలు అనుకున్న నేతలు ఇప్పుడు ఆ పార్టీ తరపున లోక్ సభ ఎన్నికల్లో బరిలో దిగడానికి వెనకంజు వేస్తున్నారు. అగ్రనేతలు సైతం పోటీకి వెనుకాడు తున్నారు. నిన్నా, మొన్నటి వరకు పోటీకి రెడీ అన్న నేతలు.. ఇప్పుడు ఒక్కొక్కరుగా.. పోటీకి ససేమిరా అంటున్నారు. నల్గొండ నుంచి బరిలోకి దిగుతానన్న శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి తనయుడు అమిత్ పోటీ నుంచి తప్పకుంటున్నానని ఇప్పటికే పార్టీకి సంకేతాలు ఇచ్చాడు. గత లోక్ సభ ఎన్నికల్లో సికింద్రాబాద్ నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేసిన మాజీ మంత్రి శ్రీనివాస్ యాదవ్ కుమారుడు సాయి కూడా

పోటీకి వెనుకడుగు వేస్తున్నారన్న ప్రచారం సాగుతోంది. మల్కాజిగిరిలో తన కొడుకు భద్రారెడ్డిని బరిలోకి దించుతానని చెప్పిన మాజీ మంత్రి మల్లారెడ్డి, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావును కలిసి.. తమ ఫ్యామిలీ నుంచి పోటీ చేయబోమని తేల్చి చెప్పేశారట. చేవెళ్ల సిట్టింగ్ ఎంపీ రంజిత్ రెడ్డి తాను పోటీకి సిద్దంగా లేనని పార్టీకి ఇప్పటికే సంకేతాలు ఇచ్చారట. ఇక వరంగల్, మహబూబాబాద్, ఆదిలాబాద్, పెద్దపల్లి, మహబూబ్ నగర్, భువనగిరి లాంటి నియోజకవర్గాల్లో పోటీ చేస్తాం, కానీ పార్టీయే ఖర్చులు భరించాలని నేతలు పట్టుబడుతున్నారు. అలాంటి హామీ పార్టీ అధిష్టానం ఇస్తేనే బరిలోకి దిగుతామని స్పష్టం చేస్తున్నారు. దీంతో గులాబీ పార్టీ తొలిసారిగా గడ్డు పరిస్థితి ఎదుర్కొంటోందని రాజకీయ వర్గాల్లో వినిపిస్తోంది. దీనికి తోడు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఒక్కొరొక్కరు సీఎం రేవంత్ జిల్లా అయిన మెదక్ నుంచి నలుగురు ఎమ్మెల్యేలు సీఎం రేవంత్ రెడ్డిను కలిసిన వారిలో ఉన్నారు. అలాగే రంగారెడ్డి జిల్లా నుంచి ఇప్ప టికే ఎమ్మెల్సీ మహేందర్రెడ్డి కాంగ్రెస్ గూటికి చేరిపోయారు. ఆయన భార్య జెడ్పీ ఛైర్మన్ సునీతా రెడ్డి, తీగల కృష్ణారెడ్డి ఆయన కోడలు జెడ్పీ ఛైర్మన్ అనితారెడ్డి లు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు లు సైతం ఇటీవలే రేవంత్ రెడ్డితో భేటీ అయ్యారు. హైదరాబాద్ మాజీ మేయర్, డిప్యూటీ మేయర్లు కాంగ్రెస్ లోకి జంప్ అయ్యారు. వరంగల్ మేయర్ గుండు సుధారాణి రేవంత్ ను కలిశారు. రామగుండం, వరంగల్ మున్సిపల్ కార్పొరేటర్లు, కౌన్సిలర్లు కాంగ్రెస్ బాట పట్టారు. తెలంగాణ వ్యాప్తంగా మున్సిపాలిటిల్లో మెంబర్స్ అంతా జంప్ అవుతున్నారు. ఇక జహీరాబాద్ సిట్టింగ్ ఎంపీ బీబీ పాటిల్,ఆయన కొడుకు భరత్ కూడా కాషాయ కండువా కప్పుకోగా.. పెద్దపల్లి ఎంపీ వెంకటేశ్ నేత కాంగ్రెస్ లో చేరారు. దీంతో సిట్టింగ్ స్థానాల్లో బీఆర్ఎస్ కొత్త అభ్యర్థులను వెతుక్కోవాల్సి వస్తోంది. అసలే అసెంబ్లీ ఎన్నికల్లో భారీ దెబ్బపడగా.. ఇప్పుడు పార్లమెంట్ ఎన్నికలు గులాబీ పార్టీకి ఊపిరి సలపనివ్వట్లే దని తెలుస్తోంది. ఇక చేవెళ్ల అభ్యర్థిగా రంజిత్ రెడ్డిని అధిష్టానం ఫైనల్ చేసినప్పటికీ పోటీలో ఉండేందుకు ఆయన ఆసక్తి చూపడం లేదని తెలుస్తోంది. ఇదే విషయాన్ని పార్టీ పెద్దలకు ఆయన స్పష్టం చేసినట్టు సమాచారం. దీనిపై రెండు, మూడురోజుల్లో ఆయన క్లారిటీ ఇచ్చే చాన్స్ ఉన్నదని విశ్వసనీయ సమాచారం. దీంతో ఒక్కో పార్లమెంట్ స్థానాల్లో ఇద్దరు చొప్పున అభ్యర్థుల పేర్లను పార్టీ పెద్దలు పరిశీలిస్తున్నట్టు తెలిసింది. ఒకరు కాదంటే మరొక రికి అవకాశం ఇవ్వాలని భావిస్తున్నట్టు టాక్ పార్టీలో వినపడుతోంది.

# ఫణిగిరి మ్యూజియంను అద్భుతంగా తీర్చిదిద్దుతాం

**బౌద్ధ విధానం, బౌద్ధ జ్ఞానానికి శిల్పా లే నిదర్శనం.**

**బౌద్ధ స్థూపాల తవ్వకాల శంకుస్థాపన, బౌద్ధ స్థల ప్రదర్శన శాల ప్రారంభం.**

**శాసన సభ్యులు మందుల సామేలు.**



నాగారం, మార్చి 11, ప్రజా జ్యోతి: దేశ, అంతర్జాతీయ స్థాయిలో ఫణిగిరి మ్యూజియం ను అందిస్తాని తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామేలు అన్నారు. సోమవారం ఫణిగిరి గుట్ట వద్ద స్థల ప్రదర్శన శాల ప్రారంభోత్సవం, గుట్టపై బౌద్ధ స్థూపాల తవ్వకాల పనుల శంకుస్థాపన కార్యక్రమంలో ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి శైలజా రామ అయ్యార్, వారసత్వ శాఖ సంచాలకులు భారతీ హొలికేళి, జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావు తో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం దేశ, అంతర్జాతీయ స్థాయిలో ఫణిగిరి ప్రత్యేక స్థానం కల్పించడం జరుగుతుందని పేర్కొన్నారు. తెలంగాణ ఆవిర్భావం తర్వాత మొదటిసారి ఫణిగిరి మ్యూజియం ను చేపట్టాని రాష్ట్రంలో 14 మ్యూజియం లు ఉన్నాయని అన్నారు. ప్రభుత్వం పురాతన బౌద్ధ వస్తువులకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. గుట్టపై 83 ఎకరాలకు పైగా ఉన్న బౌద్ధ స్తూపం ఆవరణలో వివిధ కలల స్థూపాల తవ్వకాల పనులు చేపట్టుటకు శంకుస్థాపన చేసామని అన్నారు. ఇట్టి పనులకు రూ.43 లక్షలు చెల్లించనున్నట్లు పనుకు 90 రోజుల్లో పూర్తి చేయడం జరుగుతుందని అన్నారు. ఫణిగిరిలో 1941 నుండి 1944 సంవత్సరం వరకు 12 సార్లు పురాతన శాఖ ఆధ్వర్యంలో తవ్వకాలు జరిగాయని అన్నారు.ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి శైలజా రామ అయ్యార్ మాట్లాడుతూ బౌద్ధ సంపదకు ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యత ఇస్తుందని ముందుగా



తవ్వకాలలో గల 9 బౌద్ధ పురాతన స్థూపాలు ఇటీవల కాలంలో న్యూ యార్క్ లో ని మెట్రో పాలిటియన్ , అమెరికా, దక్షిణ కొరియా లో ప్రదర్శించ బడ్డాయని తెలిపారు. బౌద్ధ పర్యాటకులు, పర్యాటక ప్రేమికులు ఎక్కువగా సందర్శన చేసేలా అద్భుతంగా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. పర్యాటక చరిత్రలో ప్రముఖ, కీలకమైన ప్రదేశంగా అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఫణిగిరి గుట్టపై శాసన సభ్యులతో పర్యాటక, సాంస్కృతిక, పురాతనవస్తు శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామ అయ్యార్, వారసత్వపు శాఖ సంచాలకులు భారతీ హెలీ కేళి, జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ లతో కలసి పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఆర్కాలజీ శాఖ డి.డి. నారాయణ, మ్యూజియమ్స్ డి.డి. నాగరాజు, ఏ.డి. మల్లు నాయక్, నర్సింగ్, తహసీల్దార్ బ్రహ్మయ్య, ఎంపీడీఓ శోభారాణి, ఆర్కిటెక్ ఇసాక్, కాన్సెల్టెంట్ పద్మనాభం తదితరులు పాల్గొన్నారు.

# ఎలక్టోరల్ బాండ్ల వివరాలు వెంటనే ఇవ్వాలి

**సిపిఎం ఆధ్వర్యంలో ఎస్ బి ఐ బ్యాంక్ ముందు ధర్నా**




మిర్యాలగూడ, మార్చి 11, ( ప్రజా జ్యోతి ): ఎలక్టోరల్(ఎన్నికల )బాండ్లను రద్దు చేస్తూ, వెంటనే ఎన్నికల బాండ్ల వివరాలు సుప్రీంకోర్టుకు సమర్పించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ లు డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఎస్బిఐ బాండ్ల వివరాలను వెల్లడించకపోవడాన్ని నిరసిస్తూ సిపిఎం ఆధ్వర్యంలో రాజీవ్ చౌక్ వద్ద ఉన్న ఎస్బిఐ బ్రాంచ్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్బీఐ ప్రజల బ్యాంకు గా కాకుండా బీజేపీ బ్యాంకు గా వ్యవహరిస్తుందని ఆరోపించారు. దేశ అత్యున్నత న్యాయస్థానం ఆదేశాలను సైతం ఎస్బిఐ బేఖాతరు చేయడం క్షమించ రాని నేరమని అన్నారు . బీజేపీ అన్ని వ్యవస్థలను తన గుప్పెట్లో పెట్టుకున్నట్లు ఎస్బిఐ నీ కూడా పెట్టుకున్నట్టు కనిపిస్తుందన్నారు. ఎన్నికల బాండ్లతో వేల కోట్లు వసూళ్లు చేసిన బీజేపీ తన బండారం బయట పడుతుందన్న భయంతోనే వివరాలు వెల్లడించ కుండా ఎస్.బి.ఐ .పై ఒత్తిడి చేస్తున్నట్లు ఆయన ఆరోపించారు .సుప్రీం కోర్టు ఆదేశాల ప్రకారం ఎస్.బి.ఐ. వెంటనే ఎన్నికల బాండ్ల వివరాలు వెల్లడించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల బాండ్లు తీసుకుని ఏకైక రాజకీయ పార్టీగా సీపీఎం ఉన్నదన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, రవి నాయక్, డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, నూకల జగదీష్ చంద్ర, పరశు రాములు, తిరుపతి రామ్మూర్తి, రాగిరెడ్డి మంగారెడ్డి, వరలక్ష్మి, వినోద్ నాయక్, నాయకులు రొండి శ్రీనివాస్, దేశి రామ్ నాయక్, వెంకటరమణ రెడ్డి, పిల్లుట్ల సైదులు, పాపా నాయక్, దయానంద్, వెంకటేశ్వర్లు,ఊర్మిల, పులమ్మ, బిక్షం,రామారావు, వెంకట్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## శాంతియుత వాతావరణంలో రంజాన్ నిర్వహించుకోవాలి

**శాంతి సమావేశంలో డిఎస్పీ రాజశేఖర రాజు**

మిర్యాలగూడ, మార్చి 11, ( ప్రజా జ్యోతి ): సర్వమత సహనంతో ప్రశాంత వాతావరణంలో రంజాన్ పండుగను జరుపుకోవాలని మిర్యాలగూడ డి.ఎస్.పి కె రాజశేఖర్ రాజు కోరారు.సోమవారం మిర్యాలగూడ రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ లో రంజాన్ మాసం ప్రారంభం సందర్భంగా "శాంతి కమిటీ" సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ సమావేశానికి పట్టణ పరిధిలో గల ముస్లిం మత పెద్దలు, వార్డు కౌన్సిలర్లు, హిందూ సంఘాల నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ అందరూ ప్రతి పండుగను మతాలకు అతీతంగా శాంతియుతంగా నిర్వహించుకోవాలని,చట్టాన్ని అతిక్రమించకుండా పండుగలను ప్రశాంతంగా జరుపుకో వాలని కోరారు. ఎవరైనా చట్టాన్ని అతిక్రమిస్తే ఉపేక్షించేది లేదు అని సూచించారు. ఈ సమావేశంలో మిర్యాలగూడ ఒకటవ పట్టణ సిఐ సుధాకర్ ,రెండవ పట్టణ సిఐ నాగార్జున, యస్.ఐ లు రాంబాబు,కృష్ణయ్య, ట్రాఫిక్ యస్.ఐ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయం చైర్మన్‌గా శేషగిరిరావు



చిలుకూరు, మార్చి 11 (ప్రజాజ్యోతి): చిలుకూరు బాపూజీ శాఖ గ్రంథాలయం నూతన చైర్మన్ గా గ్రామం కు చెందిన గరిణే శేషగిరిరావు నియామకం అయ్యారు. ఈ మేరకు ఆయన సోమవారం విలేకరులకు తెలిపారు. ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి అంగీకారంతో కాంగ్రెస్ పార్టీ నాయకుల అనుమతి తనను చైర్మన్ గా ఎన్నుకున్నట్లు తెలిపారు. గరిణె శేషగిరిరావు గతంలో కూడా చైర్మన్ గా పని చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రంథాలయ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తున్నట్లుగా తెలిపారు. తన నియామకం కు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

## ఎస్ఎస్ సేవా సమితి ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచితంగా ప్యాడ్లు, పెన్నులు పంపిణీ

దామరచర్ల, మార్చి 11, (ప్రజాజ్యోతి): మండల కేంద్రమైన దామరచర్ల లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, గురుకుల పాఠశాల ల లో సోమవారం ఎస్ఎస్ సేవా సమితి ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచితంగా పరీక్షా ప్యాడ్లు, పెన్నులను పంపిణీ చేశారు. సీనియర్ ఐఎస్ అధికారి ఆడావత్ శరత్ ఆదేశానుసారం ఎస్ఎస్ సేవాసమితి సభ్యులు ఆడావత్ శశిధర్, న్యాయవాది మిట్టపల్లి శ్రీధర్ గౌడ్ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇలాంటి ఒత్తిడి లేకుండా విద్యార్థులు పరీక్షలు రాసి విజయం సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ యూత్ నాయకుడు భైరం గోపి, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.






## రంజాన్ నెల ప్రారంభం

**ముస్లిం సోదరసోదరీమణులకు శుభాకాంక్షలు తెలియచేసిన దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి**

కొండ మల్లేపల్లి మార్చి 11 ప్రజా జ్యోతి: మహనీయుడైన మహ్మద్ ప్రవక్త ద్వారా దివ్య ఖురాన్ ఆవిర్భవించిన ఈ రంజాన్ మాసంలో.. నెల రోజులపాటు నియమ నిష్టలతో ముస్లింలు కఠిన ఉపవాస వ్రతం ఆచరించి అల్లాహ్ కృపకు పాత్రులవుతారని మరియు క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయికే రంజాన్ మాసం ఇచ్చే గొప్ప సందేశం అని అన్నారు. ముస్లింలు అతిపవిత్రంగా భావించే ఈ నెలలో వారు అనేక దైవకార్యాలు చేస్తారని, ప్రతిరోజూ ఐదు సార్లు ప్రత్యేక ప్రార్థనలు జరుపుతారని, ఈ నెలలోనే అల్లా దైవదూత ద్వారా ఖురాన్‌ను ఆకాశం నుంచి పంపించారని ముస్లింల నమ్మకం అని కొండమల్లేపల్లి మండల ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి అన్నారు... మనిషిలోని చెడు భావాల్ని, అధర్మాన్ని, ద్వేషాన్ని రూపుమాపుతూ మానవాళికి హితాన్ని బోధించే పండుగ రంజాన్ అని, రంజాన్ మాసం ప్రారంభం సందర్భంగా ముస్లిం సోదరీ సోదరీమణులకు దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.




## వీరభద్ర స్వామి దర్శనం మహాభాగ్యం

**ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలి..**
**దైవ చింతనతో మానసిక ప్రశాంతత...**
**బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు,మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్.**



దేవరకొండ మార్చి 11 (ప్రజా జ్యోతి )వీరభద్ర స్వామి అనుగ్రహముతో రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలి అని బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.సోమవారం దేవరకొండ మండలం కమలాపురం గ్రామంలో భద్రకాళి సమేత వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా వీరభద్ర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ......ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలి అని వారు అన్నారు.దైవ చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుంది అని ఆయన అన్నారు.ప్రజలు మంచి ఆరోగ్యంతో ఉండేలా చూడాలని స్వామి వారిని కోరుకున్నారు అనంతరం ఆలయ కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ ని సన్మానించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ పల్లా ప్రవీణ్ రెడ్డి,బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు టీవీఎన్ రెడ్డి,మాజీ సర్పంచ్ రేపాని ఇద్దయ్య,కాశిరెడ్డి రవీందర్ రెడ్డి,అనుపటి లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు..

## నల్గొండ ఎంపిగా కుందూరు రఘువీర్ రెడ్డిని 5లక్షల మెజార్టీతో గెలిపించుకుందాం

**జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గౌని రాజా రమేష్ యాదవ్**

దామరచర్ల,మార్చి 11, ( ప్రజా జ్యోతి ) : రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో నల్లగొండ ఎంపీగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డిని ఐదు లక్షల భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గౌని రాజా రమేష్ యాదవ్ పిలుపునిచ్చారు. సోమవారం దామరచర్ల మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన మీడియా సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా పాలన కొనసాగుతుందని, ఇచ్చిన 6 గ్యారంటీలతో పాటు పేదవారి అభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ఘనత కాంగ్రెస్ పార్టీదే అన్నారు. దేశంలో కూడా రాహుల్ గాంధీ నాయకత్వంలో అభివృద్ధి కొనసాగాలంటే కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థులనుభారీ మెజార్టీతో గెలిపించి మన సత్తా చాటాలని అన్నారు. మతతత్వబిజెపి 400 సీట్లు గెలిస్తే భారత రాజ్యాంగాన్ని మారుస్తామని అంటున్నారని, అలాంటి బిజెపికి ఎందుకు ఓటేయాలి అని ప్రశ్నించారు. పది సంవత్సరాలు అధికారం ఇచ్చిన బి ఆర్ఎస్ పార్టీలో యువతకు నోటిఫికేషన్ లేకుండా పోయింది .ఈ పదేళ్లలో చాలా వెనుకబడ్డాం అందుకే కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని, రాహుల్ గాంధీ ప్రధాని కావాల్సిన అవసరం ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీని కేంద్రంలో అధికారంలోకి తీసుకొచ్చేందుకు యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు గ్రామస్థాయిలో, బూత్ స్థాయిలో కష్టపడాల్సిన సమయం వచ్చినదని అందరూ సమన్వయంతో పని చేయాలి అని అన్నారు.మన కాంగ్రెస్, మన ప్రభుత్వం, మన ఎంపి , మన ప్రజా పాలన అనే నినాదం ప్రజల్లో తీసుకుపోవాలని కోరారు. ఈ సమావేశం లో దామరచర్ల మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాలోతు శివకుమార్,యూత్ కాంగ్రెస్ నాయకులు కాసాని విజయ్ యాదవ్, కృష్ణా నాయక్,కుర్ర నాగరాజు యాదవ్, వెంకటేష్, మున్నా పవన్, బబ్లు సతీష్, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# పోలీస్ గ్రీవేన్స్‌లో ఫిర్యాదులను పరిశీలించిన ఎస్పీ చందనా దీప్తి

**ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి**
**బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా పనిచేయాలి**



నల్లగొండ మార్చి 11(ప్రజాజ్యోతి): ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 40 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు. సోమవారం వచ్చిన పిర్యాదులు భూ సమస్యలు, భార్య భర్తల మధ్య విభేదాలు, ఫైనాన్స్ సమస్యల పైన పిర్యాదులు రావడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని, ఫిర్యాదుదారునికి భరోసా,నమ్మకం కలిగించాలని అన్నారు. ఎవరైనా చట్టవ్యతిరకమైన చర్యలు చేస్తూ శాంతి భద్రతలకు భంగం కలిగించే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని అన్నారు. బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.




## ఏఐకేఎంఎస్ నూతన కార్యవర్గం ఎన్నిక

**జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన చీర బోయిన రాజయ్య**
**ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన కుమార్**

ఆలేరు, మార్చి 11, (ప్రజాజ్యోతి): అఖిల భారత రైతు కూలి సంఘం జిల్లా అధ్యక్షునిగా చీర బోయిన రాజయ్య, ప్రధాన కార్యదర్శిగా బేజాడి కుమార్ లు ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు ఆ సంఘం జిల్లా నాయకుడు విన్నపురెడ్డి రాఘవరెడ్డి విలేకరులకు తెలిపారు. సోమవారం ఆలేరు పట్టణంలోని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో నూతన జిల్లా కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు. ఉపాధ్యక్షునిగా బర్మ బాబు, సహాయ కార్యదర్శిగా పిన్నపురెడ్డి రాఘవరెడ్డి, కోశాధికారిగా తమ్మడి అంజయ్య, కార్యవర్గ సభ్యులుగా చీర బోయిన కొమరయ్య, కర్రే స్వామి, పుప్పాల సిద్ధులు, కాకల్ల కనకయ్య, గుదే అచ్చయ్య, కొమ్మిడి గోపాల్ రెడ్డి, కడకంచి బీరయ్య, వంగాల నరసింహారెడ్డి,బడికే ఉపేందర్ తో కలిపి 15 మందితో కలిపి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు తెలిపారు.

## నాంచారమ్మ జాతర నిధులకై వినతి



భూదాన్ పోచంపల్లి, మార్చ్ 11 (ప్రజాజ్యోతి): తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ఎరుకల నాంచారమ్మ జాతరకై తెలంగాణ ఎరుకల సంఘం (కుర్రు) రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో సోమవారం రోజున మాసబ్ ట్యాంక్ ట్రైబల్ కమిషనర్ ఆఫీస్ హైదరాబాద్లో యాదాద్రి భువనగిరి జిల్లా భూదన్ పోచంపల్లి మండలంలోని పిల్లాయిపల్లి గ్రామంలో నిర్వహించే ఎరుకల నాంచారమ్మ జాతరకు నిధులు మంజూరు చేయాలని వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లోకినీ రాజు ,రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కోనేటి నరసింహ, రాష్ట్ర ఉపాధ్యక్షులు రుద్రాక్ష నరసింహ, మందలాపురం గోపాల్ ,వనం రమేష్ ,రాయపురం వెంకటేశ్వర్లు, యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు కుతాడి సురేష్ నారాయణపేట జిల్లా అధ్యక్షులు పాతపల్లి నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలి

**భవన నిర్మాణ కార్మిక నాయకులు కోలా ఆంజనేయులు**



మునగాల మార్చి 12 ( ప్రజా జ్యోతి): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా చేపట్టిన మహిళ ఇందిరమ్మ ఇండ్ల పథకం లో భవన నిర్మాణ కార్మిక కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి కోదాడ శాసనసభ్యులు ఉత్తమ్ పద్మావతి రెడ్డి , జిల్లా మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉత్తంకుమార్ రెడ్డి , గృహ నిర్మాణ శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కార్మికులకు ప్రత్యేక కోటా కేటాయించాలని మునగాల మండల భవన నిర్మాణ కార్మిక నాయకులు కోల ఆంజనేయులు పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు

## చెరువుగట్టు అమావాస్య రోజు సౌకర్యాలు కల్పించడంలో ప్రభుత్వం విఫలం

**బిఎస్పీ మండల అధ్యక్షుడు చెరుకుపల్లి శాంతికుమార్ మాదిగ**




నార్కట్ పల్లి మార్చి 11( ప్రజా జ్యోతి) తెలంగాణలోనే రెండోవ అతి పెద్ద క్షేత్రంగా విరజిల్లుతున్న శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానం చెరువుగట్టు లో ప్రతి నెల అమావాస్య రోజున భక్తులు లక్షలకు పైగా వస్తున్న సౌకర్యాలు కల్పించడం ప్రభుత్వ అధికారులు పూర్తిగా విఫలమయ్యారని బహుజన సమాజ్ పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు చెరుకుపల్లి శాంత్ కుమార్ మాదిగ ఆరోపించారు. చెరువుగట్టు గుట్టకు ఆదాయం వస్తున్న అభివృద్ధి పనులకు చేయుటకు గాను, భక్తులకు కనీస సౌకర్యం కల్పించడంలో శూన్యమని కాంగ్రెస్ ప్రభుత్వం లో ఎక్కడ అభివృద్ధి జరగడం లేదని, యాదగిరిగుట్టలో పూజా కార్యక్రమంలో పాల్గొన్న సామాజిక వర్గానికి చెందిన ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్కను, అలాగే దైద రవీందర్ ను కింద కూర్చోబెట్టి ఘోరంగా అవమానించడం, తమ జాతికి గాని, దళిత జాతిని కించపరచడం అని దళితులను కించపరిచే విధంగా చేస్తే సహించబోమని దళిత సంఘాల తరపున, మేము సైతం పోరాడుతామని బీఎస్పీ మండల పార్టీ అధ్యక్షుడు చెరుకుపల్లి శాంతి కుమార్ మాదిగ సోమవారం ప్రజా జ్యోతి పత్రిక విలేఖరితో పత్రిక ముఖంగా తెలిపారు.

## శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయానికి సుదర్శన చక్రం బహూకరణ



చౌటుప్పల్, మార్చి11( ప్రజా జ్యోతి ) చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగారం గ్రామంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయనికి నల్ల ఈది రెడ్డి, కుమారుడు నల్ల ప్రదీప్ రెడ్డి సుదర్శన చక్రాన్ని బహుకరించారు. అంతకు ముందు నల్ల ప్రదీప్ రెడ్డి-భాగ్యలక్ష్మి దంపతులు శ్రీ సీతారామ చంద్ర స్వామి దేవాలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సుదర్శన చక్రాన్ని బహుకరించిన నల్ల ప్రదీప్ రెడ్డి ని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయ చైర్మన్ దాచేపల్లి మనోహర్ గుప్త, ఉపాధ్యక్షుడు బొమ్మ రాములు శాలువాతో



సత్కరిం చారు. ఈ సందర్భంగా నల్ల ప్రదీప్ రెడ్డి కి దాచేపల్లి మనోహర్ గుప్త ధన్యవాద ములు తెలిపారు. ఈ కార్యక్ర మంలో అర్చకులు భోగ మాధవులు తదితరులు పాల్గొన్నారు.




## డెక్కన్ సిమెంట్స్‌లో జాతీయ భద్రత వారోత్సవాలు ముగింపు



పాలక వీడు, మార్చి11( ప్రజాజ్యోతి): సూర్యాపేట జిల్లా, పాలకవీడు మండలం, డెక్కన్ సిమెంట్స్ లిమిటెడ్ కర్మాగారంలో 53 జాతీయ భద్రతా వారోత్సవాల ముగింపు కార్యక్రమాన్ని సంస్థ వైస్ ప్రెసిడెంట్, సేఫ్టీ కమిటీ ప్రెసెంట్ ఎన్.శ్రీనివాస్ రాజు , సి.జి. యం (పి%డ% ఏ) ఎస్ . నాగ మల్లేస్వర రావ్, సేఫ్టీ కమిటీ జనరల్ సెక్రటరీ పి.యస్.రావ్ లు కలిసి నిర్వహించారు. ఉత్సవాల ముగింపు ప్రణాళికను అనుసరించి సేఫ్టీ కమిటీ కన్వీనర్ వేణు కార్యక్రమ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వైస్ ప్రెసిడెంట్ ఎన్ .శ్రీనివాస రాజు మాట్లాడుతూ భద్రత నియమాలను అనుసరించటం ద్వారా కర్మాగారాలే కాకుండా సమాజంలోని అన్ని వ్యవస్థలు కూడా విలువైన ఆస్తి నష్టాలను, వెలకట్టలేని ప్రాణాలను కాపాడుకోవచ్చు అని, భద్రతా ప్రమాణాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ భాధ్యతగా నడుచుకోవాలని తమ సందేశాన్ని విపులంగా తెలియచేశారు, భద్రతా వారోత్సవాల వివిధ అంశాలలో పాల్గొని గెలుపొందిన వారికి బహుమతి ప్రధానం చేశారు. భద్రత విధానాలను వివరిస్తూ సేఫ్టీ కమిటీ తరపున, సాంస్కృతిక కార్యక్రమాలను చేపట్టగా, ఇట్టి జాతీయ భద్రతా వారోత్సవాల ముగింపు కార్యక్రమ సందర్భంగా డెక్కన్ సిమెంట్స్ యాజమాన్యం వారు అందరికీ మిఠాయిలు పంపిణీ చేశారు.

## యూనిఫైడ్ కౌన్సిల్ పరీక్షలో జయ విద్యార్థుల హవా

కోదాడ టౌన్ మార్చి 11 ( ప్రజాజ్యోతి): యూనిఫైడ్ కౌన్సిల్ వారు జాతీయస్థాయిలో నిర్వహించిన నేషనల్ లెవల్ సైన్స్ టాలెంట్ సెర్చ్ ఎగ్జామినేషన్ లో పట్టణంలోని జయ ఐఐటి ఒలంపియాడ్ పాఠశాల నుండి జాతీయ స్థాయిలో 100 లోపు 20 ర్యాంకులు సాధించారని పాఠశాల కరెస్పాండెంట్ జయ వేణుగోపాల్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. 7వ తరగతి నుండి ఆల్ ఇండియా 15వ ర్యాంక్ కె శ్రీచరణ్, 8వ తరగతి నుండి ఆల్ ఇండియా 50వ ర్యాంకు జి లలితాదిత్య, 9వ తరగతి నుండి ఆల్ ఇండియా 37వ ర్యాంకు బి అక్షయ్ కుమార్, 10వ తరగతి నుండి ఆల్ ఇండియా 49వ ర్యాంకు జి లోకేష్, ఉత్తమ ప్రతిభను కనబరిచిన విద్యార్థులను, తోడ్పడిన తమ ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు. తమకు సహాయ సహకారాలు అందిస్తున్న తల్లిదండ్రులకు , శ్రేయోభిలాషులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ జయ వేణుగోపాల్ , డైరెక్టర్లు జెల్లా పద్మ, బింగి జ్యోతి, ప్రధానోపాధ్యాయులు చిలువేరు వేణు, విద్యార్థులు పాల్గొన్నారు



## సంక్షేమ బోర్డులో భవన నిర్మాణ కార్మికులకు

# ఉచిత ప్రవేశం కల్పించాలి

**భవన నిర్మాణ కార్మికులతో మొరిగాడి రమేష్.**




ఆలేరు, మార్చి 11, (ప్రజాజ్యోతి): సంక్షేమ బోర్డులో భవన నిర్మాణ కార్మికులకు ఉచితంగా ప్రవేశం కల్పించాలని సిఐటియు జిల్లా నాయకుడు మొరిగాడి రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఆలేరు మండలం శారాజిపేట భవన నిర్మాణ కార్మికుల గ్రామ కమిటీ సమావేశం పుట్టల రత్నం అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ బోర్డు ద్వారా భవన నిర్మాణ కార్మికులకు నెలకు రూ.5000 రూపాయల పెన్షన్ ఇవ్వాలని అన్నారు. గత ప్రభుత్వంలో కార్మికులకు లక్ష సైకిల్ మోటాలు ఇస్తామని హామీ ఇచ్చి మాట తప్పిందని, అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం గత ప్రభుత్వం ఇచ్చిన లక్ష్య సైకిల్ మోటార్లను భవన నిర్మాణ కార్మికులకు ఇవ్వాలని అన్నారు. అసంఘటిత రంగంలో పనిచేస్తున్న భవన నిర్మాణ కార్మికులకు రేషన్ కార్డులు, ఈఎస్ఐ, సౌకర్యం కల్పించి, కార్మికుల పిల్లలకు సంక్షేమ బోర్డు ద్వారా ఉచిత విద్య, వైద్యం అందే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇంటి స్థలం ఉన్న కార్మికులకు ఇంటి నిర్మాణం కోసం ఐదు లక్షల రూపాయలు మంజూరు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సమస్యలు పరిష్కరించనీయుల ఉద్యమాలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణం కార్మికులు కళ్యాణ్ కిష్టయ్య, పుట్ట రామనర్సయ్య, టంగుటూరు ఆంజనేయులు, చిలుకు యాదగిరి, పుట్టల చంద్రయ్య, రాజు, పాండు, యాదగిరి తదితరులు ఉన్నారు.

## శ్రీశ్రీశ్రీ త్రికుటేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు

**ఎస్సై పెరిక రవీందర్**

పెన్ పహాడ్ మండలం మార్చి 11(ప్రజా జ్యోతి): మండల పరిధిలోని నాగులపహాడ్ గ్రామంలోని త్రికూటేశ్వర ఆలయం వద్ద శివరాత్రి సందర్భంగా ప్రారంభమై కొనసాగుతున్న జాతర ఉత్సవాలను ఎస్ఐ రవీందర్ సోమవారం పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ



కార్యక్రమంలో ఆయన వెంట గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఒగ్గు దేవయ్య, రమేష్,గోవర్ధన్, సిబ్బంది సాయి, తదితరులు ఉన్నారు.

## అంజనపల్లి పిచ్చమ్మను పరామర్శించిన నెమ్మాది

పెన్ పహాడ్ మండలం మార్చి 11(ప్రజా జ్యోతి): సీపీఎం సీనియర్ నాయకురాలు మండల పరిధిలోని చీదేళ్ళ మాజీ ఎంపిటిసి సభ్యురాలు, ప్రస్తుత కొక్కిరేని గ్రామ సింగిల్విండో డైరెక్టర్ అంజనీ పల్లి పిచ్చమ్మ ఇటీవల కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకొని చెట్ల ముకుందాపురం లో తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న సందర్భంగా, ఆమెను కలిసి ఆరోగ్య పరిస్థితిని సిపిఎంజిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు అడిగి తెలుసుకున్నారు. 70 ఏండ్ల వయసులో కూడా నిరంతరం ప్రజల కోసం తపించిన నాయకురాలు పిచ్చమ్మ అని నెమ్మాది తెలిపారు. వారు త్వరగా కోలుకొని తిరిగి ప్రజా ఉద్యమాలలో చురుకుగా పాల్గొనాలని కోరారు. వారి వెంట సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు వీరబోయిన రవి, మాజి సీఐటీయూ మండల నాయకుడు కట్టెల విజయ్ కుమార్ ఉన్నారు.



## రాచకొండ శివాలయం హుండీ లెక్కింపు

**మహాశివరాత్రి ఉత్సవాల ఆదాయం 1,24,807 రూపాయలు**




సంస్థాన్ నారాయణపురం, మార్చి 11, (ప్రజాజ్యోతి) : మహాశివరాత్రి పురస్కరించుకొని రాచకొండ స్వయంభూ శంభు లింగేశ్వర స్వామి (శివాలయం) లో హుండీ ఆదాయం 1,24,807 రూపాయలు వచ్చింది. గత పది రోజుల క్రితం హుండీ ఆదాయాన్ని లెక్కించగా 42 వేల రూపాయలు వచ్చాయి. కేవలం ఈ మహాశివరాత్రి ఉత్సవాలలోనే 10 రోజుల ఆదాయం 1,24, 807 రూపాయల ఆదాయం రావడం పట్ల భక్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. అభిషేకాలు, అర్చనలు, విరాళాలు, హుండీలో వేసిన మొత్తం కలిపి ఈ ఆదాయం వచ్చినట్లు దేవాదాయ శాఖ కార్యనిర్వహణ అధికారి వెంకట్ రెడ్డి, భువనగిరి డివిజన్ పరిశీలకురాలు సుమతి లు తెలిపారు. ఈరోజు హుండీ లెక్కింపు కార్యక్రమంలో దేవాలయం అర్చకుడు శరత్ చంద్ర శర్మ, దేవాదాయ సిబ్బంది చిలువేరు రాజు, మాజీ సర్పంచ్ భారతమ్మ, నాయకులు జగన్, మారయ్య, నరసింహ, మహేష్ , ఉప్పలయ్య ,చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## చిట్యాలను ఆదర్శ మున్సిపాలిటీగా అభివృద్ధి చేస్తా

**ఎమ్మెల్యే వేముల వీరేశం**



చిట్యాల మార్చి 11(ప్రజాజ్యోతి): నల్లగొండ జిల్లా నకిరేకల్ నియోజకవర్గం చిట్యాల మున్సిపాలిటీలోని అన్ని వార్డులలో మౌలిక వసతులను కల్పించి అభివృద్ధిలో ఆదర్శంగా తీర్చిదిద్దుతామని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. సోమవారం మున్సిపాలిటీకి 15 వ ఆర్థిక సంఘం నిధులు రూ. 10.5 లక్షలతో ట్రాక్టర్, ట్యాంకర్ రూ. 7 లక్షల నిధులతో ఆటో మంజూరు కాగా ఆయన మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డితో కలిసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నకిరేకల్ నియోజకవర్గంలోని చిట్యాల మున్సిపాలిటీ అభివృద్ధి కోసం అధిక నిధులను మంజూరు చేయించి అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించేలా కృషి చేస్తానన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమం, అభివృద్ధిలపై ప్రధానంగా దృష్టి సారించిందని అందులో భాగంగానే ఎన్నికల సమయంలో ఇచ్చిన 6 గ్యారంటీల అమలుపై చిత్తశుద్ధితో ముందుకు వెళ్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి వెంకటరెడ్డి, కమిషనర్ వీరేందర్, వైస్ చైర్మన్ కూరెళ్ళ లింగస్వామి, కౌన్సిలర్లు కోనేటి కృష్ణ, బెల్లి సత్తయ్య, రెముడాల లింగస్వామి, జడల పూలమ్మ, జిట్ట పద్మ, జమాండ్ల జయమ్మ, నాయకులు పోకల దేవదాసు, జడల చిన్న మల్లయ్య, గుడిపాటి లక్ష్మీనరసింహ, ఏద్దులపూరి కృష్ణ, ఏర్పుల పరమేష్, కుక్కల మోహన్, ఎస్ కే ఇబ్రహీం, జంపల వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.



## వీధి కుక్కల నుండి కాపాడండి మహాప్రభో

**వీధి కుక్కలతో భయభ్రాంతులకు గురవుతున్న ప్రజలు**
**వెంటనే వీధి కుక్కలను పట్టించి దూరంగా వదిలేయాలని వేడుకోలు**



మునగాల మార్చి 11 (ప్రజా జ్యోతి): మునగాల మండల కేంద్రంలోని పలు వీధులలో వీధి కుక్కలతో ప్రజలు భయపడుతూ భయాందోళనకు గురవుతున్నారు. వేసవికాలం, మరికొద్ది రోజులలో పాఠశాలలకు సెలవులు ఇస్తారు కావున పిల్లలు దూరప్రాంతాలలో చదువుతున్న వారు స్వగ్రామాలకు వస్తారు , కుక్కల వల్ల వీధులలో ఆడుకునేటప్పుడు ఎలాంటి ఇబ్బందులను జరగకుండా ఉండే విధంగా కుక్కలను పట్టించి కుక్కల భారీ నుండి కాపాడాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకముందే అధికారులు స్పందించి కుక్కలను పట్టించి దూరంగా వదిలేయాలని ప్రజలు కోరుతున్నారు.

## ఎన్నికలలో ఇచ్చిన హామీలు అమలు చేయాలి

**వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు జూకంటి పౌలు**



ఆలేరు, మార్చి 11, (ప్రజాజ్యోతి): గత ఎన్నికలలో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు జూకంటి పౌలు డిమాండ్ చేశారు. సోమవారం ఆలేరు మండలం గుండ్ల గూడెం గ్రామంలో ఉపాధి హామీ పనులను ఆయన సందర్శించిన అనంతరం కార్మికుల ఉద్దేశించి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని, వ్యవసాయ, కార్మిక కుటుంబాలకు రూ.12000 అందజేయాలని అన్నారు. కరువుతో పంటలు నష్టపోయి ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న రైతులకు పంట నష్టపరిహారం ఇవ్వాలని, వ్యవసాయంపైనే ఆధారపడ్డ కూలీలకు ఉపాధి హామీ పనులు అప్పగించి వంద రోజుల నుండి 200 రోజుల వరకు పనులు కల్పించి సక్రమంగా వేతనాలు అందించాలని అన్నారు. పెరుగుతున్న ధరల కనుగుణంగా కనీస వేతన చట్టాన్ని సవరించి కార్మికులకు వేతనాలు అందజేయాలని అన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రజాసంఘాల సభ్యత్వానికి స్వచ్ఛందంగా విరాళాలు అందజేయాలని వారికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ అధ్యక్షుడు మిట్ట శంకరయ్య, వీరసారపు చంద్రయ్య, సోమిరెడ్డి, దూసరి మల్లమ్మ, ఏదునురు సోములు, గూగులోతు రేణుక, ఫీల్డ్ అసిస్టెంట్ రేణుక తదితరులు ఉన్నారు.

## రాజపేటలో చత్రపతి శివాజీ విగ్రహ ఏర్పాటుకు తీర్మానం

రాజపేట మార్చి 11 (ప్రజాజ్యోతి): మండల కేంద్రమైన రాజాపేట లో చత్రపతి శివాజీ విగ్రహ ఏర్పాటుకు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి తీర్మానం చేశారు. ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి జూన్ 6వ, తేదీన విగ్రహ ప్రతిష్టాపన చేయాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలని కోరారు.



# సమయంకాక ముందే పాఠశాలకు తాళం వేసిన తిమ్మాపురం, పుట్టలగడ్డ ఉపాధ్యాయులను తక్షణమే సస్పెండ్ చేయాలి

ఎస్ ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మం పాటి శంకర్ డిమాండ్



దామరచర్ల, మార్చి 11, ( ప్రజా జ్యోతి ): భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ దామరచర్ల మండల కమిటీ ఆధ్వర్యంలో మండలంలోని కొన్ని ప్రాథమిక పాఠశాలలను సోమవారం పర్యవేక్షించడం జరిగింది. అనంతరం ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్ మాట్లాడుతూ పుట్టల గడ్డ ప్రభుత్వ పాఠశాల సమయం ముగియక ముందే పాఠశాల కు తాళ్ళం వేసిన ప్రధానోపాధ్యాయుడిని తక్షణమే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.ఇక్కడ విద్యార్థుల సంఖ్య చాలా తక్కువ ఇక్కడ ఇద్దరు ఉపాధ్యాయులుమాత్రమే వున్నారు.గతంలో కూడాతమ సంఘం ఆధ్వర్యంలో అక్రమ డిప్యూటేషన్ల ను రద్దు చేయాలని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళడం తో నాలుగు రోజులు మాత్రమే మార్చి తిరిగి ఎం ఇ ఓ , కాంప్లెక్స్ హెడ్మాస్టర్ ఇష్టానుసారంగా పిల్లల సంఖ్య తక్కువగా వున్నా ఇక్కడ కావాలనే ఉద్దేశ్యపూర్వకంగానే మళ్ళీ డిప్యూటేషన్ వేయడం వెనుక ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. అంటే ఇక్కడ ఆర్థిక లావాదేవీల చేతులు మారుతున్నాయాఅని ప్రశ్నించారు.ఇలానే పెద్ద తండ లో విద్యార్థులు వున్నా చదువు చెప్పకుండా ఇష్టానుసారం వ్యవహరిస్తున్నారు.,ఇందిరా నగర్లో 8మంది విద్యార్థులు ఇక్కడ ఇద్దరు ఉపాధ్యాయులువున్నారు. ఇదేమిటని ప్రశ్నిస్తే ఐపిర్అనే ఉపాధ్యాయుడు నన్ను ఎంఇఓనే వేశాడు, నువ్వు ఏవరికి చెప్పుకుంటావో కలెక్టర్కి కాకుంటే ఆర్జెడీకీ చెప్పుకోండి అంటు నిర్లక్షంగా సమాధానంచెప్పడంతో తక్షణమే జిల్లా విద్యాశాఖాధికారి తో మాట్లాడించడం జరిగిందన్నారు.ఇక్కడ విద్యార్థుల సంఖ్య నిల్ ప్రభుత్వ ఉపాధ్యాయులు మాత్రం ఇద్దరు ఇద్దరు ఈ ఉపాధ్యాయులు ప్రజల పన్నులతో నెల ఒకటో తేదీనే జీతాలు తీసుకుంటూ ప్రభుత్వ విద్యా వ్యవస్థను పక్కదారి పట్టిస్తున్న ఉపాధ్యాయులు మారు మూల గిరిజన తండాలలో విద్యార్థులకు చదువులు అందని ద్రాక్షలా మారాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలనూ బాగు చేయాలని మూతపడిన ప్రభుత్వ పాఠశాలలను తిరిగి ప్రారంభం చేస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి చెప్పుతూ అన్ని ప్రభుత్వ పాఠశాల లకు ఉచిత విద్యుత్ ఇవ్వాలి అని ప్రభుత్వం ఆలోచిస్తుంటే పుట్టలగడ్డ, తిమ్మాపురంలో ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు 3గంటలకే పాఠశాల కు తాళ్ళం వేయడం ఎంత దుర్మార్గంఅని అన్నారు. ఇలాంటి ఉపాధ్యాయులు వుండ దం వల్ల పేద మధ్యతరగతి గిరిజన విద్యార్థుల చదువు కునే మారుమూల గ్రామాల్లోని తండాలో ప్రాథమిక పాఠశాలలు మూతపడడానికి కారణం అవుతున్నారని ఆరోపించారు. ఇప్పటి కైనా దామరచర్ల మండలం లో ని పిల్లలు తక్కువ వున్నా పాఠశాల లో ఉపాధ్యాయుల అక్రమ డిప్యూటేషన్ల రద్దు చేయకుంటే భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళనలకు పిలుపు నివ్వడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు మూడవత్ జగన్, కుర్ర సైదా నాయక్, దామరచర్ల మండలం కార్యదర్శి ధీరావత్ వీరన్న నాయక్,నాగేష్ తదితరులు పాల్గొన్నారు.



## పోషణ్ పక్వాడపై గర్భిణీలకు, బాలికలకు అవగాహన

**అనుముల సిడిపిఓ గంధం పద్మావతి**

నిడమనూరు,మార్చి11,(ప్రజాజ్యోతి):అంగన్వాడి–3 కేంద్రంలో పోషణ్ పక్వాడ పై పిల్లలకు,బాలికలకు, గర్భిణీలకు అనుముల సిడిపిఓ గంధం పద్మావతి, సూపర్వైజర్ సైదా బేగంలు అవగాహన కల్పించారు. సోమవారం నిడమనూరు మండల కేంద్రంలోని అంగన్వాడి కేంద్రం – 3లో ఏర్పాటు చేసిన పోషణ్ పక్వాడ పై 0 నుంచి 6 ఏళ్ల పిల్లలకు కౌమార బాలికలు, గర్భిణీ స్త్రీలు, బాలింతలు, వివిధ రూపాలలో ఉన్నటువంటి వారికి పోషకాహారం లోపాల మిల్లెట్స్ గురించి తెలిపారు. అదేవిధంగా పోషణ పక్వాడ సందర్భంగా ప్రజలకు రోజువారి ఆహారంలో మిల్లెట్స్ తీసుకోవడంపై వాటి వల్లన కలిగే ఆరోగ్య ప్రయోజనాలు, పోషణ పక్వాడ పై కార్యక్రమాన్ని రూపొందించారు .ఈ పోషణ పక్వాడ వేడుకలో పోషకాహార మిల్లెట్స్ తీసుకోవడం స్వస్థ బాలక వేడుక మిల్లెట్స్ ఉన్నటువంటి ఆహారం ఎక్కువగా తీసుకోవాలని తెలియజేశారు అదేవిధంగా వాటిలో గోధుమ ,రాగులు, పెసర్లు, కొర్రలు ,తైదలు, తదితర పోషకాహారం ఎక్కువగా ఉన్నటువంటి ఆకుకూరలు, కూరగాయలు ఎక్కువగా తీసుకోవాలన్నారు .వాటిలో పోషకాహారం లోపం భారిన పడకుండా ఉంటాము.9 నుంచి 23 వరకు అంగన్వాడి సెంటర్లలో పోషణ పక్వాడ వేడుకలు జరుపుకోవాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కేంద్రానికి వచ్చేటువంటి పిల్లలు, కిషోర్ బాలికలు, తల్లులు, అంగన్వాడి టీచర్లు రాజేశ్వరి, వహీదా, పద్మజ ,పద్మావతి, సునితా ,ఝాన్సీ ,తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంటు ఎన్నికలలో బిజెపి అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ గెలుపు కై ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేయాలి

**బిజెపి మండల అధ్యక్షుడు ననుబోతు సైదులు యాదవ్**

అడ్డగూడూరు మార్చి 11 ప్రజా జ్యోతి న్యూస్: అడ్డగూడూర్ మండల కేంద్రములో బీజేపీ మండల అధ్యక్షుడు ననుబోతు సైదులు ఆధ్వర్యంలో సాధన సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సమావేశంలో మండల పదాధికారులు,బూత్ అధ్యక్షులు, మోర్చా నాయకులు పాల్గోన్నారు నేడు జరగబోయే బూత్ సమ్మేళనం కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా మీటింగ్ కు లాభార్థి సంపర్క్ అభియాన్ పై చర్చ జరిగింది. రానున్న పార్లమెంట్ ఎన్నికలలో అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ గెలుపు కోసం కృషి చేయడం గ్రామ



ముఖ్య కార్యకర్తల ఐదుగురు పేర్లు సేకరించడం గురించి సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సమావేశంలో తుంగతుర్తి కో కన్వీనర్ కూరాకుల వెంకటేశ్వర్లు ,మండల ఉపాధ్యక్షులు బాల్నే పెద్ద బిక్షం,పూలపల్లి శంకర్ రెడ్డి,మద్ది నరేందర్,కిసాన్ మోర్చా అధ్యక్షులు కుమారస్వామి,మహిళా మోర్చా అధ్యక్షురాలు కూరాకుల అరుణ,తోట అలివేలు,యువ మోర్చా ప్రధాన కార్యదర్శి ముస్కు మధుకర్ రెడ్డి వివిధ గ్రామాల బూత్ అధ్యక్షులు తోట ఆంజనేయులు, పోరాకుల యాదగిరి, చింత యాదగిరి,దబ్బేటి సంజీవ్,కేశ గణేష్, మల్కాపురి వెంకటయ్య. గుండ రమేష్. ఏనుగుల బాలు తదితరులు పాల్గొన్నారు

## వైభవోపేతంగా బసవలింగేశ్వర స్వామి కళ్యాణం

**పాల్గొన్న జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి**



భూదాన్ పోచంపల్లి, మార్చ్ 11 (ప్రజాజ్యోతి): మండలంలోని దంతూరు గ్రామంలో శ్రీ బసవలింగేశ్వర స్వామి వార్షిక కళ్యాణ రథోత్సవ కార్యక్రమంలో భాగంగా సోమవారం రోజున స్వామి కళ్యాణ మహోత్సవం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అంగ రంగ వైభవోపేతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కొత్త మైసయ్య గౌడ్ యాదమ్మ, కొత్త శ్రీధర్ గౌడ్ లావణ్య అన్నదాన కార్యక్రమం నిర్వహించారు, భక్తులు కానుకలు మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి, ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి, ఆలయ చైర్మన్ మన్నే వెంకటరెడ్డి, వైస్ ఎంపీపీ పాక వెంకటేష్ యాదవ్, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షురాలు బత్తుల మాధవి శ్రీశైలం గౌడ్, డిసిసి ఉపాధ్యక్షులు సామ మధుసూదన్ రెడ్డి, సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షుడు సామ రవీందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ దోటి కుమార్ యాదవ్, మాజీ ఉపసర్పంచ్ బోదాసు శీను, ఆలయ కమిటీ వైస్ చైర్మన్ పల్లెర్ల పాండు యాదవ్, ప్రధాన కార్యదర్శి గంగాధర మురళి కృష్ణ సహాయ కార్యదర్శి బోదాసు ఈదయ్య, సంయుక్త కార్యదర్శి జూపల్లి లింగస్వామి, కోశాధికారి ఎర్ర కొండల్ గౌడ్, కంబాలపల్లి సత్తయ్య యాదవ్ పిఏసిఎస్ డైరెక్టర్, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు గోరుగంటి రవీందర్, కొనసం శేఖర్ యాదవ్, పల్లెల రమేష్ యాదవ్, సిద్ధగోని లింగస్వామి గౌడ్, వెంకటేశం మహిళా భక్తులు యువకులు పాల్గొన్నారు.

## కష్టంతో కాదు... ఇష్టంతో చదవాలి



హాలియా,మార్చి11(ప్రజా జ్యోతి) : విద్యార్థులు లక్ష్యాన్ని చేరుకోవాలంటే కష్టంతో కాదు.. ఇష్టంతో చదవాలని ఎంఎన్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ మంద నరేందర్ రెడ్డి అన్నారు.సోమవారం అనుముల మండల పరిధిలోని కొత్తపల్లి,ఎం ఆర్ సి,గురుకుల ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష కిట్లు ఎంఎస్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంద నరేందర్ రెడ్డి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ పట్టుదలతో చదువుకొని జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు పాఠశాలకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని కోరారు. ప్రణాళిక బద్ధంగా చదివినట్లయితే వార్షిక పరీక్షలలో మంచి ఫలితాలు సాధించవచ్చు అని చెప్పారు.పేద, మధ్యతరగతి విద్యార్థులు ఉన్నత చదువులు చదవడానికి ఇబ్బందులు కలిగి ఉంటే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు,ఎడ్ల రాజేష్,పరమేష్ , ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## విజేతలకు బహుమతుల ప్రధానం

**పురవీధులలో ఉత్సవమూర్తుల ఊరేగింపు**



పెన్ పహాడ్ మండలం మార్చి 11(ప్రజా జ్యోతి): మండల పరిధిలోని ప్రఖ్యాత, పురాతన నాగులపహాడ్ శ్రీ శ్రీ శ్రీ త్రికుటేశ్వర ఆలయంలో శివరాత్రి సందర్భంగా నిర్వహించిన జాతర ఉత్సవాలు సోమవారం రాత్రి పూర్తయ్యాయి. జాతర సందర్భంగా ఏర్పాటు చేసిన ఉమ్మడి జిల్లా స్థాయి క్రీడాపోటీలు వాలీబాల్ లో ప్రథమ,ద్వితీయ బహుమతులు కోదాడ,తడకమళ్ల,తృతీయ, చతుర్థ బహుమతులు పిల్లలమర్రి, నాగులపహాడ్ టీంలు, కోలాటంలో ప్రథమ, ద్వితీయ బహుమతులు పాచ్యానాయక్ తండా,చిలుకూరు,తృతీయ, చతుర్థ బహుమతులు సింగోనితండా, ఎన్ అన్నారం టీంలు,కబడ్డీలో మొదటి, ద్వితీయ స్థానాలలో దోసపహాడ్, హుజూర్నగర్ తృతీయ, చతుర్థ బహుమతులు చిలుకూరు,నాగులపహాడ్ టీంలు గెలుపొందాయి.ఈ సందర్భంగా విజేతలకు ఎస్ఐ రవీందర్ బహుమతులు ప్రదానం చేశారు.అవాంఛనీయ సంఘటన లు ఏవి జరగకుండా జాతరను అంగరంగ వైభవంగా నిర్వహించినందుకు ఉత్సవకమిటీకి గ్రామస్తులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ ఊరేగింపు కార్యక్రమంలో ఉత్సవకమిటీ చైర్మన్ సంకరమద్ది సుధీర్ రెడ్డి, గౌరవ అధ్యక్షులు సంకరమద్ది శ్రవణ్ రెడ్డి,కొండ జానకిరాములు, నారాయణ ప్రవీణ్ రెడ్డి, సంకరమద్ది దామోదర్ రెడ్డి, వైస్ చైర్మన్లు ఒగ్గు దేవయ్య, పోగుల జానయ్య, కమిటీ సభ్యులు సంకరమద్ది నిరంజన్ రెడ్డి, సంకరమద్ది పుల్లారెడ్డి, ఏపూరి నగేష్, ఎదుల రామిరెడ్డి, కుర్ర శ్రీనివాసు, కందుకూరి నరేష్, నారాయణ కృష్ణారెడ్డి, రాయాలి శ్రీనివాస్, సంధ్యాల హరీష్ రెడ్డి, మీసాల నాగయ్య, శ్రీనివాస్ రెడ్డి, పిఈటీలు శ్రీనివాస్, మైసయ్య, ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కోదాడ మెడికల్ షాపుల్లో డ్రగ్స్ అధికారుల దాడులు

**33 లక్షల రూపాయల మందులు స్వాధీనం....**

**అక్రమంగా నిల్వ ఉంచిన మందులు**

**మందుల స్వాధీనం**





కోదాడ టౌన్ మార్చి 11 (ప్రజా జ్యోతి): కోదాడ పట్టణంలో డ్రగ్స్ కంట్రోల్ డీజీ కమలహాసన్ రెడ్డి ఆదేశాల మేరకు పలు మెడికల్ షాపుల్లో అధికారులు ఏక కాలంలో సోమవారం దాడులు చేశారు. 9 మంది 4 బృందాలుగా ఏర్పడి మెడికల్ షాపులకు అనుసందంగా ఉన్నటువంటి గోదాములను ఎటువంటి అనుమతులు లేకుండా ఏర్పాటు చేసి వాటిలో మందులను నీలువ ఉంచడం నేరమని వారన్నారు. దీనిపై తనిఖీలు చేపట్టామని తెలిపారు.ప్రభుత్వం నిషేధించిన మందులను విచ్చలవిడిగా మెడికల్ షాపుల్లో లభ్యం అవుతుండటం దాడులకు ప్రధాన కారణమని అధికారులు చెబుతున్నారు. ఇటీవల కోదాడ పరిసర ప్రాంతాలల్లోని మెడికల్ షాపుల్లో డ్రగ్స్ మోతాదు అధికంగా ఉండే దగ్గు మందు సీసాలు, టాబ్లెట్లను ఆబ్కారీ శాఖ, జిల్లా డ్రగ్స్ అధికారులు పట్టుకున్న నేపథ్యంలో దాడులు ప్రాధన్యం సంతరించుకున్నాయి. ఈ దాడుల్లో సుమారు 33 లక్షల రూపాయల మందులను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నాలుగు ఏజెన్సీలు ఒక ఆసుపత్రి పై దాడులను నిర్వహించారు. ఈ దాడులలో డిప్యూటీ డైరెక్టర్ రాజవర్ధనా చారి, నల్లగొండ ఏడి కే దాసు, ఖమ్మం అసిస్టెంట్ డైరెక్టర్ జి ప్రసాద్, సూర్యాపేట జిల్లా డ్రగ్ ఇన్స్పెక్టర్ జి సురేందర్, నల్లగొండ జిల్లా డ్రగ్ ఇన్స్పెక్టర్ సోమేశ్వర్, భువనగిరి జిల్లా డ్రగ్ ఇన్స్పెక్టర్ అశ్విన్, జనగామ జిల్లా డ్రగ్ ఇన్స్పెక్టర్ బాలకృష్ణ, హనుమకొండ డ్రగ్ ఇన్స్పెక్టర్ జై కిరణ్, ఖమ్మం జిల్లా డ్రగ్ ఇన్స్పెక్టర్ సిహెచ్. అనిల్ కుమార్ ఈ దాడుల్లో పాల్గొన్నారు.



# యాదగిరీశుడికి చేనేత వస్త్రాలు

భూదాన్ పోచంపల్లి, మార్చ్ 11 (ప్రజాజ్యోతి): యాదగిరిగుట్ట బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని గత నెల రోజులుగా భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలోని పద్మశాలి మహాజన సంఘం ఆధ్వర్యంలో చేనేత వస్త్రాలను రూపొందించిన కళాకారుడు మేకల రామకృష్ణ నిష్టగా మగ్గాలపై నేసి అంకురార్పణ సందర్భంగా మార్కండేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి నగర ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం యాదగిరిగుట్ట ఆలయనికి చేరుకొని వస్త్రాలను సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పద్మశాలి మహాజన సంఘం అధ్యక్షులు సీత శ్రీరాములు, మున్సిపల్ చైర్మన్ చిట్టిపోలు విజయలక్ష్మి శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తడక వెంకటేశ్వర్లు, మార్కండేయ స్వామి దేవాలయ చైర్మన్ బడుగు చండీకేశ్వర్, టై అండ్ డై అధ్యక్షుడు భారత లవ కుమార్, అర్బన్ బ్యాంక్ చైర్మన్ కర్నాటి బాలసుబ్రమణ్యం, పోచంపల్లి చేనేత కార్మిక ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షుడు రాపోలు శ్రీనివాస్, ఎ కే ఎల్ బి కాంప్లెక్స్ అధ్యక్షులు కస్తూరి సుదర్శన్, పద్మశాలి మహాజన సంఘ ఉపాధ్యక్షులు భోగ నరసింహ అంకం మురళి ప్రధాన కార్యదర్శి భారత బాలరత్నం, సహాయ కార్యదర్శి కడవెరి చంద్రమౌళి, కోశాధికారి సంఘం చంద్రయ్య, డైరెక్టర్లు గంజి అంజయ్య, గుండు పాండు, కర్నాటి అంజమ్మ, మార్కండేయ స్వామి దేవాలయం ఉపాధ్యక్షుడు బోగచంద్రశేఖర్, మంగళపల్లి రాజా రమేష్, పాలాది యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



# భరణి రైస్ మిల్లులో ఘోరప్రమాదం

**గోడకూలి ఇద్దరు బీహార్ కూలీల మృతి**

మిర్యాలగూడ, మార్చి 11( ప్రజా జ్యోతి): మిర్యాలగూడ మండలం శ్రీనివాస్ నగర్ శివారులో ని భరణి రైస్ మిల్లులో సోమవారం ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. ధాన్యం నిలువ చేసే గోదాం గోడ కూలిపోయి మీద పడడం తో ఇద్దరు కూలీలు బీహార్ రాష్ట్రం, బెగుసరాయ్ జిల్లా, కనాసి గ్రామానికి చెందిన రామూర్తి యాదవ్ అలియాస్ గంగా ప్రసాద్ (55), బీహార్ రాష్ట్రం, బెగుసరాయ్ జిల్లా, ఫరీదా సమస్త పూర్ గ్రామానికి చెందిన రఘువీర్ సాహు (30)లు తీవ్రగాయాలతో అక్కడికక్కడే మృతిచెందిన సంఘటన జరిగింది. రూరల్ సీఐ వీరబాబు తెలిపిన వివరాల ప్రకారం మృతులు బీహార్ రాష్టానికి చెందినవారుకాగా కొంత కాలంగా వలస వచ్చి మిల్లులో కూలీలుగా పనిచేస్తున్నారు.సోమవారం కూలీలు యధావిధిగా ధాన్యమును మిల్లు గోదాములలో నింపుతుండగా ఒకసారి గా గోదాం గోడలు కూలిపోయి కింది వైపు దాన్యం అందిస్తున్న మృతులపై పడటంతో గోడల శిధిలాలు ధాన్యం ఒకసారిగా మీద పడటంతో అందులో చిక్కుకుపోయారు. హుటాహుటిన జెసిబి సహాయంతో శిధిలాలు ధాన్యం తొలగించడంతో తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందారు.సమాచారం అందుకున్న రూరల్ సిఐ వీరబాబు సంఘటన స్థలాన్ని పరిశీలించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. సామర్థ్యానికి మించి ధాన్యాన్ని నింపడంతోనే ప్రమాదం సంభవించినట్లు ప్రాథమికంగా అంచనా చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

# గ్రామీణ ప్రాంత నిరుపేదలకు పల్లె దవకానాలతో మెరుగైన వైద్యం

**20 లక్షలతో ఆరోగ్య ఉపకేంద్రం నిర్మాణం కు శంకుస్థాపన**

**మంత్రి సహకారంతో మండలంలోని గ్రామాలను అభివృద్ధి చేస్తాం**

**ఎంపీపీ గూడెపు శ్రీనివాస్**

హుజూర్ నగర్ మార్చి 11(ప్రజా జ్యోతి): గ్రామీణ ప్రాంతాల్లోని నిరుపేదలకు పల్లె దవకానాలతోనే మెరుగైన వైద్యం అందుతుందని అందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని ఎంపీపీ గూడెపు శ్రీనివాస్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని బూరుగడ్డ మాచవరం గ్రామంలో 20 లక్షలతో నిర్మిస్తున్న ఆరోగ్య ఉప కేంద్రం పల్లె దవాఖానాకు ఎంపీపీ గూడేపు శ్రీనివాసు, డిసిఎంఎస్ డైరెక్టర్ దొంగరి వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు చక్కర వీరారెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అరుణ్ కుమార్ దేశ్ ముఖ్ తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో మండలాలను అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. పల్లె దవాఖానాల తో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించనున్నట్లు తెలిపారు. బూరుగడ్డ మాచవరం కారకాయలగూడెం గ్రామాల్లోని ప్రజలకు ఈ ఆస్పత్రి ద్వారా సేవలు అందించనున్నట్లు వెల్లడించారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హుజూర్ నగర్ ఏరియా ఆసుపత్రికి రెండు కోట్లతో సిటీ స్కాన్ ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. వంద పడకల ఆసుపత్రిలో ఐదు కోట్ల రూపాయలతో మెరుగైన వసతులు భవనాల నిర్మాణం చేపడుతున్నట్లు వెల్లడించారు. పేదలకు రక్తం అందించేందుకు బ్లడ్ బ్యాంకు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. లింగగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఆరోగ్య ఉప కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. పల్లె ప్రాంతాల్లో వేసవిలో నీటి ఎద్దడి నివారణకు మంత్రి పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేస్తున్నారని వెల్లడించారు. ప్రభుత్వం పేదల సంక్షేమానికి పాటు పడుతుందన్నారు. ఆరు గ్యారెంటీ పథకాలను కచ్చితంగా అమలు చేస్తుందన్నారు బస్సుల్లో ఆర్టీసీ ఉచిత ప్రయాణం 500 కే సిలిండర్ అందిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సాముల శివారెడ్డి ఎండి నిజాముద్దీన్ , దొంగరి సత్యనారాయణ, ఎరగాని బిక్షం, గడ్డం నాగయ్య, రాగం లింగయ్య, అజ్మతుల్లా, కుందూరు శ్రీనివాస్ రెడ్డి, కర్నాటి వీరనాగిరెడ్డి, ఉస్తెల గురువారెడ్డి, డిప్యూటీ తాసిల్దార్ కమలాకర్ , ఎంపీడీవో లావణ్య డిప్యూటీ డిఎంహెచ్వో నిరంజన్ , డాక్టర్ పుష్పలత, ఇందిరాల రామకృష్ణ, ప్రత్యేక అధికారి తుమ్మల శ్రీనివాస్, ఎస్ఐ ముత్తయ్య, ఎరగని నరసింహారావు, బత్తిని వీరబాబు తదితరులు పాల్గొన్నారు.



# పదవ తరగతి విద్యార్థులకు పెన్నులు, ఫ్యాడ్లు పంపిణీ


మునగాల మార్చి 12 (ప్రజా జ్యోతి): మునగాల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2003 నుండి 2005 వరకు తెలుగు స్కూల్ అసిస్టెంట్ గా పని చేసి పదవీ విరమణ పొందిన ఎస్ కే జానీ మియా పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు పెన్నులు ఫ్యాడ్లను పంపిణీ చేశారు. ఈ



కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి. సీతారామరాజు ఉపాధ్యాయులు ఎస్ .కే అబ్దుల్ సత్తార్, ఎస్. కే ఫాతిమా బేగం, వి. గోవర్ధన్, వై. జ్యోతి, ఎస్.కె జాఫర్, విద్యా భవాని, నారాయణరెడ్డి, పద్మ, ఉషారాణి లు పాల్గొన్నారు.

# సంకల్ప సిద్ధి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి నూతన ఆలయ పూర్ణ ప్రతిష్ట మహొత్సవం

రాజపేట మార్చి 11 (ప్రజా జ్యోతి): రాజపేట మండలం రేణిగుంట రెవెన్యూ గ్రామ పరిధిలో కొత్తగా నిర్మించిన సంకల్ప సిద్ధి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి నూతన ఆలయ పూర్ణ ప్రతిష్ట మహొత్సవ కార్యక్రమాలు ఈ నెల 12వ, తేదీ నుండి వారం రోజుల పాటు జరగనున్నాయని ట్రస్ట్ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా పలువురికి ఆహ్వాన పత్రికలు అందజేశారు. సోమవారం ఈ సందర్భంగా ఆలయ ట్రస్ట్ సభ్యులు వివరాలు తెలిపారు. 12వ, తేదీ మంగళవారం అంకురార్పణతో కార్యక్రమాలు ప్రారంభమవుతాయన్నారు. 13వ, తేదీ విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచనం, యాగ మందిర పూజ, యాగశాల ప్రవేశం, వాస్తు పూజ, అగ్ని మాధనం, నవగ్రహ ఆరాధన, ప్రధాన కలశ స్థాపన, అగ్ని ప్రతిష్టాపనలు, ప్రధాన హొమములు, బలి ప్రదానం, ఆశీర్వ చనము, తీర్థ ప్రసాద వితరణ ఉంటుందన్నారు. 14వ, తేదీ సంకల్పం, ఇతర పూజా కార్యక్రమాలు అర్చన తీర్థ ప్రసాద వితరణ ఉంటుందన్నారు. 15వ, తేదీ పూజా కార్యక్రమాలు కొనసాగుతాయని, 16వ, తేదీ పాయసం సంతనార్థులు హొమం కార్యక్రమం అర్చన తీర్థ ప్రసాద వితరణ, 17వ, తేదీ విగ్రహ ప్రతిష్టాపన యంత్ర ధ్రువ మూర్తి స్థాపనలు మహదాశీర్వచనం రుత్విక్ సత్కారం, 18వ, తేదీ సోమవారం సుప్రభాతం, మహా శాంతికర కల్యాణోత్సవం ఆశీర్వచనం తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమాలు జరుగుతాయని ఈ కార్యక్రమానికి పలువురు ప్రముఖులు ప్రజాప్రతినిధుల హాజరవుతున్నారని, టీటీడీ ప్రధాన అర్చకులు వేణుగోపాల దీక్షితులు ఇతర ప్రముఖ అర్చకులు పాల్గొంటున్నారని ట్రస్టీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుంభాల శోభారాణి ఎల్లారెడ్డి, సూదిరెడ్డి కళావతి నాగిరెడ్డి, కూర కళ్యాణి బద్రీనాథ్, వట్టం మంజుల రాఘవేంద్ర, సమ్మెట వెంకట రాజేశ్వరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.



# డాక్టర్ బంటు కృష్ణ జర్నలిజంలో గోల్డ్ మెడల్ సాధించడం హర్షణీయం

## సిపిఐ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సన్మానం




సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 11 (ప్రజాజ్యోతి): కవి,రచయిత,రాష్ట్ర ఉత్తమ జర్నలిస్టు అవార్డు గ్రహీత,సీనియర్ జర్నలిస్ట్,టి యు డబ్ల్యూ జె,ఐజే యు సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి బంటు కృష్ణ ఇటీవల జర్నలిజంలో పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం నుంచి పీహెచ్ డీ పూర్తి చేసి డాక్టరేట్ తో పాటు రాష్ట్రగవర్నర్ తమిళసై సౌందర్య రాజన్ చేతుల మీదుగా గోల్డ్ మెడల్ అందుకోవడం హర్షణీయమని సిపిఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు అన్నారు.సిపిఐ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ధర్మభిక్షం భవన్ లో సోమవారం డాక్టర్ బంటు కృష్ణను శాలువాతో ఘనంగా సన్మానించి స్వీట్లు పంచారు.ఈ సందర్భంగా సిపిఐ,ఏఐటీయూసీ నాయకులు మాట్లాడుతూ జర్నలిజం రంగాన్ని ఒక వృత్తిగా భావిస్తూ అనేక అంశాలపై జాతీయ అంతర్జాతీయ స్థాయిలో కూడా మూడు దశాబ్దాలుగా విశ్లేషణాత్మక వ్యాసాలు రాసేవాడని కొనియాడారు. ఇదేరంగంలో ఒక జర్నలిస్టుగా ఉంటూ అంచెలంచెలుగా ఎదిగి గవర్నర్ చేతుల మీదుగా బంగారు పథకాన్ని పొందటం పట్ల సిపిఐ పార్టీ పక్షాన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఐటియుసి ప్రాంతీయ అధ్యక్షుడు దంతాల రాంబాబు,సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యులు అనంతుల మల్లేశ్వరి,ఏఐటియుసి ప్రాంతీయ సలహాదారు చామల అశోక్,ఎఐటియుసి సీనియర్ నాయకుడు నీలా శ్రీనివాస్,రిక్షా యూనియన్ అధ్యక్షులు పెంద్రకృష్ణ,గోపి,యూత్ నాయకులు కామేష్,వెంకట్ తదితరులు పాల్గొన్నారు.



# వాటర్ ట్యాంకులను ప్రారంభించిన టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్ రెడ్డి

సూర్యాపేట రూరర్ మార్చ్ 11(ప్రజా జ్యోతి): సూర్యాపేట మండల పరిధిలోని ఇమంపేటగ్రామ సమీపంలో ఉన్న కస్తూర్బా గాంధీ స్కూల్‌ను కొన్ని రోజుల క్రితం నీటి ట్యాంకులు లేక నీరు రావడంలేదని విద్యార్థినిలు నీటి సమస్య గురించి వారికీ చెప్పుకున్నారు. వెంటనే స్పందించిన టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్ రెడ్డి నిర్మించి ఈస్తానని ఆరోజు మాటిచ్చారు.హామీ ఇచ్చిన విధంగా స్ప్రెడ్ ఇండియా సంస్థ చైర్మన్ పటేల్ శ్రీధర్ రెడ్డి మరియు టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్ రెడ్డి నిధుల నుండి కట్టించి ఈరోజు వాటర్ ట్యాంకులను ప్రారంభోత్సవం చేశారు. పటేల్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ నా మిత్రుడు సురేష్ ఎలక్ట్రికల్ సురేష్ 20 ట్యూబ్ లైట్లు అ స్కూల్ కు బహుకరించారు.

మీకు ఎలాంటి సమస్య వచ్చినా నా ఇంటి తలుపులు 24 గంటలు తెరిచే ఉంటాయి అన్నారు. మీరు మంచిగా చదువుకొని ఉన్నత స్థాయిలో ఉండాలని కోరుకుంటున్నామన్నారు. ఈ స్కూల్ ను దత్తత తీసుకొని మరింత అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు.

# పరీక్ష సామాగ్రి పంపిణీ చేసిన అక్షర ఫౌండేషన్

## రాంరెడ్డి దామోదర్ రెడ్డి




సూర్యాపేట ప్రతినిధి మార్చి 11(ప్రజాజ్యోతి):అక్షర ఫౌండేషన్ సూర్యాపేట ఆధ్వర్యంలో సుధాకర్ పీవీసీ ప్రొడక్ట్ ప్రయివేటు లిమిటెడ్ సూర్యాపేట వారి సౌజన్యంతో మారుతీ విద్యానికేతన్ ట్రస్ట్ స్కూల్ శాంతి నగర్ నందు సూర్యాపేట జిల్లాలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదివే 10 తరగతి వార్షిక పరీక్షలు రాయబోయే విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ కార్యక్రమానికి మాజీమంత్రి వర్యులు రాంరెడ్డి దామోదర్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు.దామోదర్ రెడ్డి మాట్లాడుతూ ఈ నాటి సమాజంలో విద్య,వైద్య రంగాలకు చాలా ప్రాముఖ్యత ఉన్నదని,విద్యార్థులు అందరూ కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని,తల్లిదండ్రుల కలలను నిజం చేయాలని తెలిపారు.విద్యార్థులు అందరూ అన్నీ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.అక్షర ఫౌండేషన్ వారు చేస్తున్న విద్య, వైద్య,క్రీడా సాంస్కృతిక,సామాజిక,వృత్తి నైపుణ్య రంగాలలో విశేష సేవలందిస్తున్న అక్షర ఫౌండేషన్ సభ్యులను అభినందించారు.ప్రభుత్వం తరపున అక్షర ఫౌండేషన్ వారికి సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.విద్యార్థులకు ప్యాడ్స్, పెన్నులు, పెన్సిళ్లు,స్కెళ్ళు అందజేశారు. పాఠశాలకు ఎనిమిది వేల రూపాయల గ్రంథాలయ పుస్తకాలు కూడా అందజేసారు.ఈ కార్యక్రమంలో సుధాకర్ పివీసీ మేనేజింగ్ డైరెక్టర్ మీలా మహాదేవ్,అక్షర ఫౌండేషన్ చైర్మన్ యాస రాంకుమార్ రెడ్డి,బత్తుల దామోదర్ రెడ్డి,రుద్రంగి కాళిదాసు,ఆరే శ్రీలత,శర్మ,మూర్తి,డా.మీలా సందీప్ కుమార్, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.



# పరస్పరం మతాలను గౌరవించుకుంటూ పండుగను నిర్వహించుకోవాలి

## ముస్లిం మహిళలు షాపింగ్ చేసే సమయంలో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా షీటీమ్స్ బృందాలతో నిఘాను పటిష్టం

## జిల్లా అడిషనల్ ఎస్పీ రాములు నాయక్

నల్లగొండ మార్చి 11(ప్రజాజ్యోతి): పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా నల్లగొండ జిల్లా అడిషనల్ ఎస్పీ రాములు నాయక్ ఆధ్వర్యంలో వివిధ మత పెద్దలతో పీస్ కమిటీ సమావేశం. పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా సోమవారం నల్లగొండ జిల్లా అడిషనల్ ఎస్పీ ఆధ్వర్యంలో వివిధ మత పెద్దలతో నల్లగొండలోని సఫూర గార్డెన్ ఫంక్షన్ హాల్ లో శాంతి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ మన భారత దేశం బిన్నత్వంలో ఏకత్వన్ని చాటుతూ ప్రపంచానికి ఆదర్శంగా నిలుస్తోంది అని తెలిపారు. పరస్పరం మతాలను గౌరవించుకుంటూ పండుగను నిర్వహించుకోవాలని తెలిపారు, అన్ని కులాల మతాల పండుగ పర్వదినాలను శాంతియుతంగా ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని తెలిపారు. మత సామరస్యం గురించి ప్రతి ఒక్కరు పాటుపడాలని తెలిపారు. శాంతి భద్రతలు అదుపులో వుంటెనే అబివృద్ది జరుగుతుంది అని తెలిపారు. ముఖ్యంగా మత సామరస్యానికి ప్రతీకగా నల్లగొండ జిల్లా వుందని తెలిపారు. నల్గొండ జిల్లాలో గల అన్ని మతల కులాల వారు సోదర భావంతో మెలగడం మంచి సంప్రదాయమన్నారు. సోషల్ మీడియాలో మత ఘర్షణల ప్రేరేపిత వార్త ఏదైనా వస్తే నమ్మవద్దని తెలిపారు. వెంటనే పోలీసువారికి తెలుపాలని సూచించారు. పట్టణలలో గ్రామంలో ఏ చిన్న సంఘటన జరిగిన పోలీసులకు లేదా డయల్ 100 ఫోన్ చేసి తెలిపినచో వెంటనే సమ్యసను పరిష్కరిస్తాం అని తెలిపారు. పుకార్లు నమ్మవద్దని తెలిపారు. ముస్లిం సోదరీ సోదరులకు పవిత్రమైన మాసం రంజాన్ మాసంలో మసీదు వద్ద పటిష్టమైన భద్రతా చర్యలు చేపడతాం నమాజ్ ఈ టైంలో ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా చూడాలని ట్రాఫిక్ సీఐ కి ఆదేశాలు జారీ చేశారు. ముస్లిం మహిళలు షాపింగ్ చేసే సమయంలో ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా షీటీమ్స్ బృందాలతో నిఘాను పటిష్టం చేస్తామని తెలిపినారు. మజీదు ల వద్ద ఎలాంటి ట్రాఫిక్ ఆంక్షలు ఉండవని ముస్లిం సోదరులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ యస్ బి రమేష్, నల్లగొండ డిఎస్పి శివరాం రెడ్డి, వన్ టౌన్ సత్యనారయణ టూ టౌన్ సిఐ డానియల్, ఎస్సైలు పట్టణ పీస్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





# అక్రమ కట్టడాలపై చర్యలు తీసుకోవాలి

## హైకోర్టు స్టే ఉన్న అక్రమ నిర్మాణం జరిపారు

కోదాడ టౌన్ మార్చి 11 (ప్రజా జ్యోతి): హైకోర్టు స్టే ఉన్నప్పటికీ మున్సిపల్ పరిధిలో గుడిబండ రోడ్డులోని మహేంద్ర షోరూం దగ్గరలో అక్రమంగా గది నిర్మాణం జరిపారని ఇదే విషయమై పలుమార్లు మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకువెళ్లానని, తక్షణమే స్పందించి అక్రమ నిర్మాణం తొలగించాలని చేకూరి వెంకటేశ్వర్లు కోరారు. ఈ మేరకు సోమవారం మున్సిపల్ కమిషనర్ కు మరోసారి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కోదాడ మున్సిపల్ పరిధిలోని గుడిబండ రోడ్డు లోని మహేంద్ర షోరూం దగ్గరలో సర్వేనెంబర్ 759, 762 లో గల భూమి కోర్టులో పరిధిలో ఉందని తెలిపారు .ఇట్టి వివాద స్థలంలో ఎటువంటి అక్రమ నిర్మాణాలు జరపవద్దని , నోటీసులు జారీ చేశారని తెలిపారు . అయినప్పటికీ హైకోర్టు స్టేను అతిక్రమించి అట్టి స్థలంలో గది నిర్మాణం చేపట్టారని పేర్కొన్నారు. నిర్మాణం జరుగుతున్న క్రమంలో కూడా మీకు ఫిర్యాదు చేశానని తెలిపారు. గది నిర్మాణం అనంతరం బయట ప్లాస్టింగ్ చేస్తున్నారని, పూర్తిస్థాయిలో చర్యలు తీసుకోకపోతే గది పైకప్పు కూడా వేయడానికి సిద్ధంగా ఉన్నారని, తెలిపారు. కావున అధికారులు వెంటనే స్పందించి నిర్మాణాలను తొలగించాలని కోరారు.

## పనులు నిలిపివేసిన అధికారులు

హైకోర్టు స్టే పరిధిలో సర్వేనెంబర్ 759,762 ఉన్నందున ఏ టువంటి నిర్మాణాలు జరపవద్దని సోమవారం మున్సిపల్ అధికారులు వీరబాబు, నాగరాజు, గదినిర్మాణానికి సంబంధించి సిమెంట్ పనులు (ప్లాస్టింగ్) ను అడ్డుకున్నారు. పూర్తిస్థాయిలో విచారణ చేస్తున్నామని అధికారులు తెలిపారు.